


# క్షీరసాగర మథనం

**- నిర్మలాదిత్య**

*(గత సంచిక తరువాయి)*

"ఇదేదో మాఫియా కార్టల్ లాగా అనిపిస్తున్నది", అన్నాడు అరసు.

"అలాగే అనుకో", అన్నాడు మహేష్ నవ్వుతూ "ఇప్పటి నుంచి నీవు కూడా ఈ కార్టల్ లో సభ్యుడు".

"మరి ఈ గుంపును లీడ్ చేస్తున్నది ఎవరు?", అన్నాడు అరసు.

"గుంపు కాబట్టి, నిర్ణయాలన్ని కలిసే తీసుకుంటారు. కానీ నువన్నట్టు వీళ్ళందరిని కలిపి, లీడ్ చేసేది ఒకరే. నువ్వు డిన్నర్ పూర్తి అయ్యేసరికి నీకు అది ఎవరో తెలిసి పోతుంది", అన్నాడు మహేష్.

డిన్నర్ కి పెద్ద రౌండ్ టేబిల్ చుట్టూ చేరారు. ఒకరి తరువాత ఒకరు వారి బిజినెస్ గురించి, ఇలా చేస్తే వారికి, మిగతా వారికి బాగుంటుందని, కొందరు ఛలోక్తుల తో బాటు మాట్లాడారు. అలా జరుగుతున్నప్పుడు, పక్కనున్న వారితో కొందరు మాట్లాడుతూ, వినడం, మాట్లాడడం రెండు చేస్తుండడం వల్ల మంద్ర స్తాయి లో రణగొణ ధ్వని బ్యాక్గ్రౌండ్ నాయిస్ లాగా వినిపిస్తూనే ఉంది. చివరికి పి.ఎల్. లేచాడు మాట్లాడడానికి. మొత్తం హాల్ లో నిశ్శబ్దం ఆవరించింది. అరసుకు కు వచ్చిన రెండు ప్రశ్నలకి 'ఎవరీ గుంపు?' 'ఎవరు ఈ గుంపు కు లీడర్?' సమాధానం దొరికి పోయింది.

పి.ఎల్. మాట్లాడుతూ " అరసును మీరందరూ కలిసి ఉంటారు. అరసు ఈ మధ్యనే చదువులు పూర్తి చేసుకుని, పి.ఎల్. గ్రూప్లో చేరాడు. ఇక మీదట మీరు నాతో బాటు, అరసును ఇలాంటి సందర్భాలలో కలుస్తుంటారు.

"ఇక పోతే మీరు కొన్ని సమస్యల గురించి ప్రస్తావించారు. ఎక్కువ మంది, స్విస్ ప్రభుత్వం తొందరలోనే వాళ్ళ దేశంలో విదేశీయులు తెరిచిన బ్యాంక్ అకౌంట్ వివరాలు ఓ అంతర్జాతీయ ఒప్పందం క్రింద పంచుకోబోతుంది అని ఆందోళన వ్యక్త పరిచారు.

నేను, మనందరికి మన విదేశీ కంపెనీలు, అకౌంట్లు తెరిపించిన మన పనామా లాయర్ లు, కన్సల్టెంట్ ల తో మాట్లాడాను. మొన్ననే మా మహేష్ పనామా లాయర్ ని జినివాలో కలిసాడు.

మీరు ఏమాత్రం భయపడాల్సిన పని లేదు. పనామా లాయర్ లు మరో సారి చెక్ చేశారు. మన అకౌంట్లు అన్నీ కేయ్ మాన్ , బ్రిటిష్ వర్జిన్ ద్వీపాల క్రింద వస్తాయి. అవి మన అకౌంట్లు అని తెలిసే ప్రసక్తి ఏ మాత్రం లేదు.

"ఒక వేళ ఒకటో రెండో కంపెనీ అకౌంట్లు బయట పడినా మన గ్రూప్ లోనే ప్రభుత్వంలో పని చేసే ఉన్నతాధికారులు, రాజ కీయ నాయకులు ఉన్నారు. మనకు ఆవిషయం తెలిసి ఆ ఆస్తులు మరో చోటికి మార్చేసి, అకౌంట్లు మూసేయడమో లేక కంపెనీని మూసేయడమో చేసిన తరువాత కానీ ఆ వివరాలు బయట మీడియా కు పొక్క కుండ చూడ గలరు" అన్నాడు.

అక్కడ వచ్చిన వారిని చూసిన తరువాత, అరసుకు పి.ఎల్. మాటలలో సందేహ పడాల్సినది ఒక చుక్క కూడా కనపడలేదు.

మీటింగ్ అయ్యిపోయిన తరువాత, మహేష్ పి.ఎల్ ఇదివరకే చెప్పి ఉంచడం వల్ల సిద్దార్ద్ ను మరో మీటింగ్ ఉందని ఆపేసాడు. కలసి వచ్చారు కాబట్టి రీమాను కొంత సేపు ఆగమంటే, రీమ "నో ప్రాబ్లెమ్ నాన్న. అరసు కేన్ డ్రాప్ మి. అతనికి నా అప్పార్ట్మెంట్ కూడా చూపెడతాను", అంది.

సిద్దార్ద్, మహేష్, పి.ఎల్ మాత్రం మిగిలారు ఫార్మ్ హౌస్ లో. ఫార్మ్ హౌస్ లోనే పి.ఎల్ కు కట్టించిన ఆఫీసు రూమ్ కి వెళ్లారు ముగ్గురు.

"సిద్దార్ద్ కంగ్రాట్స్, ఇన్ని రోజులైనా మీకు సినిమా పరిశ్రమ పైన ఉన్న పట్టు సడలలేదు. మొన్న రిలీజ్ అయ్యిన మీ సినిమా కూడా సూపర్ హిట్", అని పొగిడాడు పి.ఎల్.

"అవును. దానికి నా ఫ్యాన్ బేస్ చాలా మటుకు కారణం. వారే నా సినిమాలను చాలా సార్లు మళ్లీ మళ్లీ చూస్తుంటారు. నా వంతుకునేను,  నా ఫ్యాన్స్ ఏమి ఎదురు చూస్తున్నారో అలాంటి కథలే నా సినిమాలకు ఎన్నుకుంటాను", అన్నాడు, ఇలాంటి ప్రశ్నలకి, పొగడ్తలకి అలవాటైన సిద్దార్ద్.

"అక్కడికే వస్తున్నాను. మీకింత మంది ఫ్యాన్స్ ఉన్నారు కదా. మీరెందుకు పాలిటిక్స్ లో చేరి రాబోయే ఎన్నికలలో నిలబడకూడదు", అన్నాడు పి.ఎల్.

"రాజకీయాలకు, నాకు పొత్తు ఎక్కడండి. పైగా కోట్లు పోయాలి. పోసినా గెలుస్తామన్న నమ్మకం లేదు", అన్నాడు సిద్దార్ద్.

"అలా ఎలా అంటారు. రీగన్ హాలీవుడ్ నుంచే ప్రెసిడెంట్ అయ్యాడు కదా. మీ కున్న ఫ్యాన్ బేస్ మీరు ఎన్నికల్లో నిలబడితే తప్పక గెలిపిస్తుంది. ఇక డబ్బులు అంటారా, నా పైన వదిలేయండి. ఎలా బయప్ప రెడ్డి, ఎర్రసామి ల పార్టీలకు మా గ్రూప్ నుంచి ప్రతీ ఎలెక్షన్లకు కోట్లు పోస్తున్నాము. మా డబ్బుకు తగ్గ ప్రతి ఫలం మాకు దక్క లేదని అనిపిస్తుంది. ఆ మొత్తం డబ్బు మీరు గెలవడానికి వెచ్చిస్తాము", అన్నాడు పి.ఎల్.

"ఒక వేళ గెలిచినా, నా ఒక్కడి వల్ల మీ సమస్యలు ఎలా తీరుతాయి", అన్నాడు సిద్దార్ద్.

"మేము ఓ పోల్స్ రిసెర్చ్ కంపెనీని ఓ మూడు నెలల క్రితం సర్వే కి నియోగించాం. వారు ప్రజలు, బయ్యప్ప రెడ్డి పార్టీ అన్నా, ఎర్రా సామి పార్టీ అన్న విసిగి పోయారు. ఇదే మనకు సదవకాశం. మనమే ఓ కొత్త పార్టీ ఆరంభిద్దాం. మంచి లబ్ద ప్రతిష్టులను పార్టీలో చేర్పించి, ఎన్నికలకు టికెట్లు ఇప్పిద్దాం. అందులో చాల మంది, మన టికెట్ కోసం వారే డబ్బులివ్వ వచ్చు", అన్నాడు పి.ఎల్.

"నాకు కొత్త పార్టీ పెట్టే ఓపిక లేదు. బయప్ప రెడ్డి పార్టీ టికెట్ కోసమో లేక ఎర్రా సామి పార్టీ టికెట్ కోసమో ప్రయత్నిస్తే సరిపోలా. అయినా దీని వల్ల మీకేమి లాభం", అన్నాడు సిద్దార్ద్.

"ఇప్పుడు రెండు పార్టీల మీద ప్రజలకు నమ్మకం పోయింది. కొత్త పార్టీ పెడితేనే, నీవు, కొత్త పార్టీలో ఉన్న మన వాళ్లు గెలిచే అవకాశం ఎక్కువ ఉంది అని సర్వే లో నిర్ధారణ అయ్యింది. ఇక నా గురించి నీకు బాగానే తెలుసు. ఇదిగో మన కార్టల్ ను ఇందాక కలిసాము కదా. మన వారి అవసరాలు, నీ అవసరాలతో బాటు నాకు తెలుసు. కాబట్టి నీవు గెలిచి ఈ కొత్త పార్టీతో ప్రభత్వ మేర్పరిస్తే, నాకు విజయమే కదా. ఆలోచించి చెప్పు", అన్నాడు పి.ఎల్.

"తరువాత చెప్పేదేమిటండి. మీరు అడిగితే దానికి తిరుగేమిటి? నేను ప్రెస్ మీట్లో , ప్రజల ముందు ఉపన్యాసాలు ఇవ్వగలను. నా ఫ్యాన్స్ తో మీటింగ్లకు క్రికెట్ స్టేడియం సరిపోదు. మీరో తారీఖు చెప్పండి, ఆ రోజు కొత్త పార్టీ పెడుతున్నట్లు ప్రెస్ వాళ్ళని పిలిపించి చెప్పగలను", అన్నాడు సిద్దార్ద్ ఉత్సాహంగా.

"సర్వే వాళ్ళు, జనాలు ఇటీవల అభద్రదతలో భయ పడుతున్నారు అని చెప్పారు. సంఘంలో వస్తున్న మార్పులు, కుల, మతాలకు తగ్గిపోతున్న ప్రాముఖ్యం కూడా వారిని భయ పెట్టు తున్నదని సర్వే వల్ల తెలిసింది. మీ ఊపన్యాసాలలో, ఈ భయాలను ప్రవేశ పెట్టి జనాల ఫీలింగ్స్ తో మీరు ఆడుకోవాలి. అందరూ మార్పుకోసం మీకే ఓటు వేస్తారు", అన్నాడు పి.ఎల్.

"తప్పకుండా పి.ఎల్. మళ్ళీ తరచుగా కలుస్తుంటమేమో కదా. ప్రస్తుతానికి సెలవు తీసుకుంటాను. మీతో టచ్ లో ఉంటాను", అన్నాడు సిద్దార్ద్.

సిద్దార్ద్ వెళ్లి పోయిన తరువాత, మహేష్ కూడా పి.ఎల్ నుంచి సెలవు తీసికుంటూ,"ఏంటి సార్, సిద్దార్ద్ లాంటి వాడికి బ్రేక్ ఇచ్చి  పెద్ద పదవులు అంటగడుతున్నారు. నమ్మకస్తుడేనా? అతనికి కొంచెం ఆడవారంటే వీక్నెస్ ఉంది అని కూడా తెలుసు", అన్నాడు, సందేహాస్పదంగా.

"ఆ రిసెర్చ్ కంపెనీ వాళ్ళు సిద్దార్ద్ ను కూడా రిసెర్చ్ చేయ మని చెప్పాను. వారు ఇచ్చిన సిద్దార్ద్ ఫోటోలు చాలు మనకు. అవి ఉన్నంత కాలం సిద్దార్ద్, అలానే సిద్దార్ద్ నడిపే ఈ ప్రభుత్వ యంత్రాగము మన గుప్పిట్లో ఉన్నట్లే", నవ్వాడు పి.ఎల్.

రీమాను డ్రాప్ చేయడానికి వెళ్లిన అరసు, మరుసటి రోజు పొద్దున, రీమ ఇంటి నుంచే ఆఫీసుకు డైరెక్ట్ గా వచ్చేసాడు.

– 30 –

ఫ్లోరిడా

నవంబర్, 2014

విశ్వం ను ఒక రోజు హాస్పిటల్ లో ఉంచి మరుసటి రోజు డిశ్చార్జ్ చేసేసారు. ఈ దేశంలో ఎక్కువ రోజులు హాస్పిటల్ లో ఉంచక పోవడానికి కారణం రోబోటిక్, లేప్రస్కోపిక్ లాంటి ఆపరేషన్లు చేయడం అయ్యితే, ఇన్సూరెన్స్ సిస్టం కూడా మరొకటి. కావలసిన దానికంటే ఒక రోజు కూడా హాస్పిటల్ రూమ్ లో ఎక్కువవుంటే,  ఇన్సూరెన్స్ కవర్ చేయదు.

ఒక వారం తరువాత మళ్ళీ పిలిచారు. ఆ వారం రోజులు సీత, లక్ష్మి ఇంట్లోనే ఉండడం వల్ల ఇట్టే గడిచి పోయింది. వారం తరువాత లక్ష్మి వెళ్ళిపోయింది. తన మొదలు బెట్టిన స్టార్ట్ అప్ కంపెనీ కోసం, ఎదో కొత్త డేటా మీద పని చేస్తున్ననానని చెప్పింది. సీత డ్రైవ్ చేస్తూ, విశ్వం ను మళ్ళీ హాస్పిటల్  చెక్ అప్ కు మరుసటి వారం తీసుకెళ్లింది.

హాస్పిటల్ లో నర్స్ ప్రాక్టీషనేర్ ఉన్నాడు. చెక్ చేసి, ఏమి ఇబ్బంది లేదు అని విశ్వం ను అడిగి తెలుసుకుని, ప్యాథాలోజిస్ట్ రాసిన రిపోర్ట్ విశ్వంకు ఇచ్చి ఆ రిపోర్ట్ వివరించాడు.

"విశ్వం ఆల్ గుడ్ న్యూస్. ఈ రిపోర్ట్ ప్రకారం సర్జన్ ప్రోస్టేట్ పూర్తిగా తీసేసాడు. జీరో మార్జిన్ అంటే కాన్సర్ ఏమాత్రం మిగల్చకుండా పూర్తిగా తీసేసారని అర్థం. ఓ నెల తరువాత మీరు పి ఎస్ ఏ రిపోర్ట్ తో బాటు రండి. మీ శరీరంలో పి ఎస్ ఏ, ఏ మాత్రం ఉండకూడదు. ఆ రీడింగ్ జీరో రావాలి", అని చెప్పాడు.

విశ్వం కు, అంతకు మించి సీత కు ఒక్కసారి ఓపెద్ద భారం తగ్గినట్లయ్యింది. బయటకు వచ్చి చూస్తే లోకం కొత్తగా, అందంగా, సంతోషంగా కనిపించింది.

ఇంటికి వస్తూనే రాబర్ట్ నుంచి ఫోన్.

"ఎలా ఉన్నావు విశ్వం. ఆపరేషన్ బాగా జరిగిందని విన్నాను. ఫలితాలు ఏమిటి?", అన్నాడు రాబర్ట్.

"బాబ్ థాంక్స్ ఫర్ కాలింగ్. ఆపరేషన్ బాగా జరిగింది. కాన్సర్ నుండి కొలుకున్నట్లే", అన్నాడు విశ్వం.

"గ్రేట్ న్యూస్. కంగ్రాట్స్. వచ్చే వారం వస్తున్నావుగా , లెట్ అస్ సెలబ్రేట్", సంతోషంగా అన్నాడు రాబర్ట్.

"తప్పకుండా. అన్నట్టు పోయిన వారం లె ఆఫ్స్ , కొంత మందిని ఉద్యోగంలోనుంచి తీసేసారు అని విన్నాను. తీసేసారా. మనకు తెలిసిన వారు ఎవరైనా పోయారా?", సంకోచిస్తూ, తనను ఆందోళనకు గురి చేస్తున్న ప్రశ్నను బయట పెట్టాడు విశ్వం.

"ఎస్ చాలా మందిని తీసేసారు. సూసన్ నీ టీమ్ మెంబెర్ కదా, ఆవిడకి ఉద్యోగం పోయింది...",తీసేసిన వారి పేర్లు చెప్తూ పోతున్నాడు రాబర్ట్.

తనను తీసి వేసి ఉంటే, ఈ పాటికి బెత్ కాంటాక్ట్ చేసి ఉండేది. ఈ సారి కూడా తప్పించుకున్నట్లే. విశ్వం ఒక్క సారి రిలీఫ్ అనిపించింది. సుసాన్ కు ఫోన్ చేసి విచారించి, దిగులు పడ వద్దని ఏదైనా సహాయం, అవసరం అయ్యితే తనను కాల్ చేయమని చెప్పాడు.

ఇంకో వారం కూడా డాక్టర్ సలహా ప్రకారం సెలవు తీసుకున్నాడు కాబట్టి విశ్వం సీతలు ఇంట్లోనే ఉంటూ, కొత్తగా మళ్ళీ తిరిగి వచ్చిన ప్రశాంతతను తమతోనే ఉంచేసుకున్నారు.

విశ్వం, ఆపరేషన్ కు ముందు వేసిన ఫిల్టర్ కూడా ఆ వారమే తీయించేసుకున్నాడు. దానికో పొద్దు సరిపోయింది.

మరుసటి వారం, మొదటి రోజు సోమవారం ఇంట్లోనుంచే లాగ్ అయ్యాడు విశ్వం, ఆఫీస్ పనికి.

లాగ్ అయ్యి, అవ్వక ముందే బెత్ చాట్ కు వచ్చేసింది. మాట్లాడాలి ఫోన్ చేయమని.

"బెత్, గుడ్ మార్నింగ్", అన్నాడు విశ్వం.

"గుడ్ మార్నింగ్ విశ్వం. కంపెనీ నిర్ణయం వల్ల కొంత మంది స్టాఫ్ ను తగ్గించాలనుకుంటున్నారు. దుర దృష్టవశాత్తూ నీ పొజిషన్ అనవసరం అనుకున్నారు. నీకు కొన్ని మెయిల్స్ పంపిస్తాను.. హెచ్ ఆర్ నంబర్ కూడా పంపిస్తాను. నీకు ప్రశ్నలు ఉంటే వారు సహాయం చేస్తారు..." అని ఇంకేవో మాటలు చెప్పి ఫోన్ పెట్టేసింది బెత్.

బెత్ మాట్లాడుతుండంగానే ఆవిడ నుంచి వరుసగా తనను తీసేస్తున్నట్టు, తరువాత చేయాల్సిన పనుల గురించి వస్తున్న మెయిల్స్ చేస్తున్న బీప్ శబ్దాలు సమ్మెట పోట్లు లాగా అనిపోయించాయి విశ్వం కు. ఆ అనుకోని పరిణామంతో విశ్వం మెదడు మొద్దుబారిపోయింది.

కొంత సేపు తరువాత తేరుకొని, హెచ్ ఆర్ దగ్గరి నుంచి వచ్చిన మెయిల్స్ చదవసాగాడు. ఒకటి ఉద్యోగంలోనుంచి తీసేస్తున్నట్లు. మిగతా విషయాలు హెచ్ ఆర్ తో మాట్లాడ మని, హెచ్ ఆర్ కాంటాక్ట్ నెంబర్ ఇచ్చారు. అటు తరువాత, తనకు ఓ ఆరు నెలల జీతం ఇస్తున్నట్లు, మరోటి తనకు మరో ఉద్యోగం వచ్చేంత వరకు ప్రభత్వ కోబ్రా పథకం ద్వారా హెల్త్ ఇన్సూరెన్స్ లభ్యమయ్యేటట్లు చేస్తున్నట్టు. మరి మెయిల్ లో ఈ ఆరు నెలల జీతం, హెల్త్ ఇన్సూరెన్స్ కావాలంటే, కంపెనీ మీద, తీసివేసినందుకు, ఏ లాంటి కేస్ వేయాకూడదన్న అగ్రిమెంట్ల మీద సంతకం చేయాలి అని ఉంది.

తన వయస్సు ఎబ్భై పై పడడం వల్ల ఉద్యోగం తీసేసినారు అని విశ్వం కు అనిపించినా, అంత పెద్ద కంపెనీ మీద దావా వేయడం కష్టమే. దానికి తోడు ఇప్పుడు ఉద్యోగం నుంచి తీసివేసినందుకు ఇచ్చే ఆరు నెలల డబ్బు కావాలంటే కంపెనీ తో ఇలాంటి కేస్ లు వేయకూడదు అంటున్నారు.

తను పిరమిడ్ గ్రూప్ మీద చేస్తున్న రీసెర్చ్ ముగింపు దగ్గరలో ఉంది. అందు వల్లే తీసేసారా? జవాబులు లేని ఈ ప్రశ్నలు పరంపరతో విశ్వంకు చిరాకు వేసింది.

లేచి, ఇంటి వెనుక లానై లో యోగ చేస్తున్న సీత దగ్గరికి వెళ్లి, ఉద్యోగం పోయిందని, పొద్దున్నుంచి జరిగిన విషయాలు పూస గుచ్చి నట్లు చెప్పాడు విశ్వం. దాదాపు 20 ఏళ్ళు ఆ కంపెనీ కి పని చేసి, అదే తన రెండో ఇల్లు లాగా పరిగణించిన ఆఫీసు ను వదలాలంటే ఎంత కష్టం మో సీతకు తెలియంది కాదు.

"మీరూ ఏ మాత్రం వర్రీ అవ్వకండి. మీకుండే డిగ్రీలకి, అనుభవానికి సులభం గానే కొత్త ఉద్యోగం దొరుకుతుంది. మీరు కొంత ప్రయత్నించారంటే ఇంత కంటే మంచి ఉద్యోగమే దొరుకుతుంది. ఆ పని ముందే చేసి ఉండాల్సింది. కాన్సర్ జయించిన మీరు, ఈ సమస్యను ఎదుర్కొనలేరా? అన్నట్టు మన బంగారం కొత్త కంపెనీ ఆరంభించింది. నేను పని చేస్తూనే ఉన్నాను. మనము ఆకలితో చావము లెండి. కొన్ని రోజులు వెకేషన్ అనుకొని, మీకు నచ్చిన పని చేసుకొని సంతోష పడండి", అంటూ సుతారంగా అనూనయించింది.

ఆ మాటలు విన్న విశ్వంకు వెంటనే ఊరట కలిగింది. సీత వెకేషన్ తీసుకోమన్నా, తరువాత ఏమి చేయాలి అన్న ఆలోచనలు విశ్వం మెదడు లో క్రమ్ము కున్నాయి. లక్ష్మి ఈ వీకెండ్ ఇంటికి వస్తుంది కదా అన్న ఆలోచన వచ్చిన వెంటనే విశ్వం మనస్సు తేలిక పడింది.

ఇంట్లో భోజనం చేసేటప్పుడు ఒకరికొకరు వడ్డించుకుంటూ, కబుర్లు చెప్పుకుంటూ తినడం అలవాటైపోయింది. లక్ష్మి కి ఆ సమయం చాలా ఇష్టం. ఆ వీకెండ్ డిన్నర్ చేసేటప్పుడు అవీ, ఇవీ మాట్లాడుతూ డెసర్ట్ తినే టప్పుడు విశ్వం తన ఉద్యోగం పోయిందని లక్ష్మి తో చెప్పాడు.

"అదేంటి నాన్న. మీకు ఉద్యోగం పోవడమేమిటి? ప్రతీ పొజిషన్ లో మీకు మీరే అని ప్రూవ్ చేసుకున్నారు. ఇప్పుడు కూడా పిరమిడ్ గ్రూప్ మీద చాలా విషయాలు బయటికి తెచ్చారు", అని ఆశ్చర్యంగా అంది.

"నేనూ అలానే ఆశ్చర్య పడ్డాను బంగారం. అదీ ఒక విధంగా మంచిదే.ఈ సమయంలో కొంచెం రెస్ట్ తీసుకోవచ్చు", అంది సీత.

"అవును నాన్న మీరు రెస్ట్ తీసుకోండి. నేనూ సంపాదిస్తున్నాను కదా. అన్నట్టు, పిరమిడ్ కంపెనీ మిస్టరీ కనుక్కున్నాను నాన్న", అంది సంతోషంగా అంది లక్ష్మి.

"కంగ్రాట్స్ బంగారు. ఏమి కనుక్కున్నావు? ఎలా కనుక్కున్నావు?", విశ్వం సంతోషం తో , గర్వంతో అడిగాడు.

"నువ్వు ఊహించింది కరెక్ట్ నాన్న. కాదంటే నాకు ఇప్పుడు సాలిడ్ ప్రూఫ్ దొరికింది. పిరమిడ్ గ్రూప్ ఆర్థిక సమస్యలలో ఉందని కనుక్కొని రష్యా మాఫియా గ్రూపులు పిరమిడ్ అదినేత లతో ఒప్పందం కుదుర్చుకుంది. రష్యా మాఫియా పిరమిడ్ గ్రూప్ లో ఉన్న రెడ్ రాక్ కేసినో లాంటి కంపెనీ ల కు క్యాష్ ఓడలు, యాట్ లు, ఫాస్ట్ కార్ల ద్వారా దొంగగా అందచేస్తే, ఆ కంపెనీలు ఈ రష్యా మాఫియాకు చెందిన కేయ్ మాన్ ద్వీపంలో రిజిస్టర్ చేసిన కంపెనీ లకు కన్సల్టింగ్ సర్వీస్ అని బ్యాంక్ చెక్కుల ద్వారా, ప్రైజ్ డబ్బులని డెబిట్ కార్డు ల ద్వారా మాఫియా మనుష్యులకు పంపిస్తున్నాయి. ఆ డబ్బులు బ్యాంకు ల ద్వారా చూపెట్టగలిగిన ఆ మాఫియా కంపెనీ లు, మయామీ లాంటి సిటీలలో

మిలియన్స్ పోసి మళ్లీ పిరమిడ్ గ్రూప్ కి చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా కొంటారు. ఈ ఆస్తులు కొనే టప్పుడు పిరమిడ్ గ్రూప్ కంపెనీ 60 మిలియన్స్ కి కొన్నది మాఫియా వాళ్లు 100 మిలియన్స్ అలా ఇచ్చి కొనడంతో, పిరమిడ్ కంపెనీకి 40 మిలియన్స్ లాభం వస్తుంది. అది మాఫియా డబ్బు లాండర్ చేసినందుక కమీషన్", అంది లక్ష్మి.

"ఈ కథ నేను ముందు చెప్పిందే కద, బంగారం. నీకు ఈ కంపెనీల వెనుక ఉన్న మనుష్యులు, కంపెనీలు, ట్రస్ట్ ల వివరాలు తెలుసా. ఇవి దొరకడం కష్టం కదా", అన్నాడు విశ్వం.

"అక్కడే మా స్టార్ట్ అప్ సహాయ పడింది. మీరు చెప్పిన సమస్యను దానిని పరిష్కరించే మార్గం గురించి ఆలోచించాను. బ్యాంక్ ల నుండి ఈ అకౌంట్ల వివరాలు సేకరించడం కష్టం. అలాగే ఈ అకౌంట్లు బ్యాంకుల లో తెరిచిన వారి నుండి తెలుసుకోవడం ఇంకా కష్టం. అప్పుడే ఈ చైన్ లో వీకెస్ట్ లింక్ ఈ పనామా లాయర్ల లాంటి మధ్యవర్తులని అనిపించింది. పనామా లాయర్ల గురించి విన్నాను. ఆ పనామా లాయర్ల ఆఫీస్ సిస్టం చూస్తే అస్సలు సెక్యూరిటీ లేదు. రెండు ఏళ్ళు గా సర్వర్ లకి వేయాల్సిన ప్యాచ్ లు వేయలేదు. సిస్టం నుంచి మొత్తం డేటా లాగేసాను. మొదట మీ పిరమిడ్ కంపెనీ వివరాలే చూసాను. మొదటి నుంచి చివర వరకు కంపెనీ ల వివరాలు, వాటి మధ్య నున్న అనుబంధాలు దొరికాయి", అంది లక్ష్మి.

క్యాన్సర్ వచ్చాక భగవంతుని పైన గడిపే సమయం కొంచెం ఎక్కువే అయ్యింది సీత, విశ్వం లకు. విశ్వం, సీతలు ప్రతి రోజు రాత్రి భగవద్గీత నుండి ఓ శ్లోకంమో, పురాణములనుంచి ఒకటి రెండు పేజీలు చదవడమో చేసే వారు.

"నీకు క్షీర సాగరం అంటే తెలుసా", అన్నాడు విశ్వం. సీత చిరు నవ్వు నవ్వింది. ఇలా క్విజ్ ప్రశ్నలు, జవాబులు విశ్వం, సీత, లక్ష్మిలకు ఎప్పటి నుంచో వస్తున్న ఆటే.

"అదే 'పాల కడలి' అన్న పాట ఉంది కదా. పాల సముద్రము", అంది సీత లక్ష్మి కి హింట్ ఇద్దామన్న ఉద్దేశ్యం తో.

"తెలుసు. అదే కదా మహా విష్ణువు పడుకొని ఉండే సముద్రం", అంది లక్ష్మి.

"అవును, నాకు ఈ పిరమిడ్ గ్రూప్ లాంటి కంపెనీలు చేస్తున్న పనులు చూస్తే క్షీర సాగర మథనం గుర్తుకు వస్తుంది. ఈ కేయ్ మన్ లాంటి కెరీబియన్ ద్వీపాలు పాల సముద్రం లో దూరంగా ఉన్నాయి అనిపిస్తుంది", అన్నాడు విశ్వం.

"బాగానే ఉంది మీ పోలిక. అంటే ఈ పిరమిడ్ లాంటి కంపెనీలు దేవతలా, అసురులా?", నవ్వుతూ అంది లక్ష్మి.

"కంపెనీ లు కాదు. ఈ కంపెనీ వెనుక ఉన్న మనుష్యులు. ఆ రష్యా మాఫియా వెనుక ఉన్న బాస్, ఈ పిరమిడ్ కంపెనీ అధినేతలు దేవతలే", అన్నాడు విశ్వం.

"మరి అసురులు ఎవరో?", అంది లక్ష్మి.

"నాకూ అదే ప్రశ్న వచ్చింది", అంది సీత.

"వీళ్ల క్రింద పనిచేసే వారందరు అసురులే. మాఫియా కోసం దొంగ తనంగా, క్యాష్ రూపంలో ఉన్న డాలర్ నోట్లు పడవల మీద అంద జేస్తున్న జనం, పిరమిడ్ కంపెనీ అవసరాలకు తగినట్లు లోన్లు ఇస్తూ ఆ అకౌంట్ల కోసం పాటు పడుతున్న మా లాంటి బ్యాంక్ ఉద్యోగులు", అన్నాడు విశ్వం.

"అలా పోల్చేసారు ఏమిటండి. తప్పు పనులు చేస్తున్న వారిని దేవతలతో, కర్మ ను నమ్మి బతుకుతున్న సగటు మంచి వారిని అసురలతో", అంది సీత.

"క్షీర సాగర మధనం లో జరిగింది మనీ లాండరింగే కదా. దేవతలు అసురులను మోసం చేసి అమృతంతో పాటు కామధేను లాంటి వన్నిటిని సొంతం చేసుకున్నారు. ఇక్కడా అదే జరుగుతున్నది. ఈ మధనం లో దేవతల లాంటి ఈ అధినేతలను ఏమి చేయలేము. వారు అమృతం తాగిన దేవతల లాగానే చిర కాలం అన్ని ఐశ్వర్యాలతో బ్రతుకు తారు. ఎంతో కష్టపడి చిలికిన ఆ పాల సముద్రంలో దొరికిన అమృతాన్ని, తెలివిగా దేవతలు మోహిని దగ్గర ఇవ్వడం ప్లేస్మెంట్. మోహిని తెలివిగా పంచడం లేయరింగ్, దేవతలు అందిన అమృతాన్ని పంచుకొని తినడం ఇంటెగ్రేషన్ . ఈ మధనం లో ఎవరినైనా నష్ట పడితే అది ప్రాణాలు పోగొట్టుకున్న కొందరు అసురులే. దేవతలకు ఏమీ కాదు", అన్నాడు విశ్వం.

"మరి బ్యాంక్ ల సంగతి ఏమిటి", అంది లక్ష్మి

*(ముగింపు వచ్చే నెలలో)*

Post your comments